సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 28: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గత నాలుగు నెలలుగా బిల్లులు, వేతనాలు చెల్లించకపోవడంతో అప్పులపాలై వంట నిర్వహణకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాగిజావ వండి విద్యార్థులకు పెట్టాలని ఆదేశిస్తున్నా.. ప్రభుత్వం దానికి అయ్యే ఖర్చులను మాత్రం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు ముడిమడుగుల సరోజ, పాలెం రాజమ్మ, శ్యామల, రాజేశ్వరి, ఓదెమ్మ, సుద్దాల కళావతి, సిద్ధం సత్తక్క, మల్లక్క, ప్రమీల, కొమురక్క, చంద్రకళ, మాలతి ఉన్నారు.

అరునక్కనగర్‌లో కార్డెన్‌సెర్చ్

అరునక్కనగర్‌లో పట్టుబడిన వాహనాలతో పోలీసులు

శ్రీరాంపూర్, డిసెంబర్ 28: శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరునక్కనగర్‌లో శనివారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్టు తనిఖీలు నిర్వహించారు. సీఐ వేణుచందర్, ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు అరునక్కనగర్‌లోని ఇంటింటా, వాడవాడలా తనిఖీలు (కార్డెన్ సర్చ్) చేశారు. తనిఖీల్లో భాగంగా అనుమతి పత్రాలు లేని 25మోటర్ సైకిళ్లు, నాలుగు ఆటోలు, ఐదు కార్లను పట్టుకున్నారు. సైరన్ ఏర్పాటు చేసుకున్న కార్లు, నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను సీజ్ చేశారు. నేరాల సంఖ్య తగ్గించడానికి ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ జైపూర్ ఎస్ఐ శ్రీధర్, భీమారం ఎస్ఐ శ్వేత, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

లక్షెట్టిపేట, డిసెంబర్28: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 14వ విడుత ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను డీఆర్డీఏ పీడీ కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన వివరాలను ప్రజా వేదికలో చదివి వినిపించారు. మండలంలోని 18 జీపీల్లో రూ.2.36 కోట్లు పనులకు ఖర్చు చేశారు. 1100 పెనాల్టీగా తేల్చగా, రూ.33,088 రికవరీకి ఆదేశించారు.గ్రామ స్థాయిలో నిర్వహించాల్సిన రికార్డులు పూర్తి స్థాయిలో నిర్వహించలేదని డీఆర్పీలు ప్రజావేదికలో వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, అంబుడ్స్‌మెన్ శివరాం, ఏపీవో కిరణ్, స్టేట్ మానిటరింగ్ టీం వేణు, ఏపీవో వేణుగోపాల్, ఈసీ స్వామి, డీఆర్పీలు, ఈజీఎస్ సిబ్బంది, జీపీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

జీపీ కార్యదర్శిపై ఫిర్యాదు

కోటపల్లి, డిసెంబర్ 28: కోటపల్లి గ్రామ పంచాయతీ నిధులు ₹21,450 కార్యదర్శి డ్రా చేసి దుర్వినియోగానికి పాల్పడ్డాడని మాజీ కారోబార్ కొంకటి సుందర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ మహేంద్రనాథ్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీలో గతంలో తాను పని చేసి మానేసినప్పటికీ.. తన పేరుతో మరో వ్యక్తి ఖాతాలోకి డబ్బులను బదిలీ చేసినట్లు వివరించారు. ఈ విషయంపై విచారణ జరిపించాలని కోరారు.

మిత్రుడికి అండగా...

దండేపల్లి, డిసెంబర్28: రంగంపెల్లికి చెందిన అల్లంల ప్రభాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బాల్య మిత్రుడికి మెరుగైన వైద్యం కోసం పూర్వ విద్యార్థులు (2005-06లో ఎస్సెస్సీ బ్యాచ్) ₹13వేల ఆర్థిక సాయం అందించారు.

ఎంఎన్‌యూ సమావేశం

జన్నారం (దండేపల్లి), డిసెంబర్28: జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్‌లో శనివారం మోడల్ యునైటెడ్ నేషన్స్ సమావేశం (ఎంఎన్‌యూ) నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, గ్లోబల్ సమస్యలపై అవగాహన, విమర్శనాత్మకమైన ఆలోచన సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు ఇది ఒక చక్కని వేదిక అని పలువురు పేర్కొన్నారు. స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్, ఎక్సలెన్స్ ప్రిన్సిపాల్ శ్యామ్‌లాల్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

CHANGE OF NAME
BY THIS DEED I, THE UNDER SIGNED **MOHIUDDIN S/O. SHAIK MOHAMMED** R/o.H.NO.7-7-44/56/49/1 SANJAYNAGAR, ADILABAD T.S., HAVE CHANGED MY NAME TO **CHUNNU MIYA S/O. SHAIK MOHAMMED** FOR ALL FUTURE PURPOSES.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% పన్నుతో
సంప్రదించండి: 91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

జిల్లాలో క్రైమ్ రేటు పెరిగింది

- ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు
- జిల్లాలో 2024లో జరిగిన నేరాల వివరాలు వెల్లడి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 28: గతేడాదితో పోలిస్తే జిల్లాలో ఈ ఏడాది క్రైమ్ రేటు పెరిగిందని ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది జిల్లా వ్యాప్తంగా 1,063 కేసులు నమోదు కాగా.. ఈ సారి 1,207కేసులు నమోదైనట్లు చెప్పారు. జిల్లాలో 2024 ఏడాది కాలంలో జరిగిన నేరాల వివరాలను శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాదితో పోల్చితే ఎస్సీ, ఎస్టీ నేరాలు 41.66 శాతం, పోక్సో 35శాతం, మహిళలపై అఘయిత్యాలు 6.21శాతం, గంజాయి విక్రయాలు 129.41 శాతం పెరిగినట్లు చెప్పారు. హత్య కేసులు 45.45శాతం, ఆస్తి సంబంధ నేరాలు 24.77శాతం, నరహత్యలు 40 శాతం, దొమ్మి కేసులు 20శాతం, కిడ్నాప్ కేసులు 25శాతం, రేప్ కేసులు 11.11 శాతం, సైబర్ నేరాలు 32శాతం తగ్గాయని వెల్లడించారు. కాగా, 2023లో మూడు దోపిడీ కేసులు, ఏడు 104చోరీలు, 22హత్యలు, 24కిడ్నాప్‌లు, లైగింక వేధింపులు 27, చీటింగ్ కేసులు 96, ఇతర ఐపీసీ కేసు లు 440 మొత్తం 1,063 కేసులు నమోదైన ట్లు తెలిపారు. అలాగే ఈ ఏడాది 2024లో ఒక దోపిడీ కేసు, 80చోరీలు, 12హత్యలు, 18కిడ్నాప్‌లు, 24 లైగింక వేధింపులు, 170 చీటింగ్ కేసులు, 536ఐపీసీ కేసులు, మొత్తం 1,207 కేసులు నమోదైనట్లు తెలిపారు.

ఉచిత కంటి ఆపరేషన్లు

చెన్నూర్, డిసెంబర్ 28: చెన్నూర్‌లో బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 12మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. కంటి వైద్యుడు అభిషేక్ మాట్లాడు తూ, గ్రామీణ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజేశ్వరి మెమోయల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ నిర్వాహకుడు బండారి లక్ష్మణ్ సూచించారు. సిర్సా, పుల్లగాం గ్రామాలకు చెందిన 12మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశామన్నారు.

డిజిటల్ ల్యాబ్‌ను వినియోగించుకోవాలి

- కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే
- హట్టి ఆశ్రమ పాఠశాలలో డిజిటల్ ల్యాబ్ ప్రారంభం

కంప్యూటర్ గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూగుప్తా

కెరమెరి, డిసెంబర్ 28: డిజిటల్ ల్యాబ్‌ను గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. జిల్లాలోని హట్టి ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ ల్యాబ్‌ను సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తాతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తరగతుల్లో బోధించే పాఠ్యాంశాలతోపాటు డిజిటల్ ల్యాబ్‌ల ద్వారా అర్థంకాని విషయాలను నేర్చుకుని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల తరగతులు ముగిసిన తర్వాత విద్యార్థులు ప్రతిరోజు గంటసేపు డిజిటల్ ల్యాబ్‌లో కూర్చొని అర్థంకాని పాఠాలను వినాలన్నారు. జిల్లాలోని హట్టి, ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాలలలో డిజిటల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 28: నస్పూర్ మున్సిపాలిటీలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాత మంచిర్యాల 132సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో నస్పూర్‌లో ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యు త్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆది, సోమవారాల్లో అంతరాయం

మంచిర్యాల (ఏసీసీ), డిసెంబర్ 28: సాంకేతిక లోపాలు, మరమ్మతుల నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు విద్యు త్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ డీఈఎం ఎం ఖైసర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 132/22 కేవీ సబ్‌స్టేషన్ పాత మంచిర్యాలలో మరమ్మతులు జరుగుతున్న క్రమంలో రెండు రోజులపాటు 33/11 రాంనగర్ ఉపకేంద్రం, ఏసీసీ ఉప కేంద్రం, రాజీవనగర్ ఉప కేంద్రం పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఏడీఈ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీవో మహేశ్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 28: విద్యార్థులు విద్యతోపాటు సామాజిక విలువలు జీవన నైపుణ్యాలను అలవర్చుకోవాలని డీసీపీవో బూర్ల మహేశ్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పిల్లల సమగ్ర అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. మహనీయుల ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని.. పెద్దలు, గురువులతో మర్యాదగా మెలగాలని సూచించారు. ఇక్కడ బాల రక్షక్ భవన్ సిబ్బంది చంద్రశేఖర్, బాల ప్రవీణ్, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ యాదగిరి, సంతోష్, సునీల్, శంకర్, అత్మరాం, రాజేంద్రప్రసాద్, సునీల్ కుమార్, తదితరులు ఉన్నారు.

ప్రశ్నించే గొంతును అనగదొక్కడానికే దాడులు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఇన్‌చార్జి కన్వీనర్ సుధాకర్

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 28: ప్రశ్నించే గొంతును అనగదొక్కడానికే ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నయింపాషాపై దాడి చేశారని ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి కన్వీనర్ సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు రాముగౌడ్, మజీద్, జిల్లా అధ్యక్షుడు నల్ల నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నయింపాషా జిల్లాలో జరిగే అనేక అవినీతి కుంభకోణాలను వెలికితీస్తున్నారని, తప్పు చేస్తున్న అధికారులను ప్రశ్నిస్తున్నారని తెలిపారు. కక్షసాధింపు ధోరణితోనే అతడిపై దాడి చేశారని ఆరోపించారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. సమావేశంలో పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు హైదర్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు విజయ్ మల్లంగి, బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి జునైద్, కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి వికాస్, మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాజేందర్, తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

చింతలమానేపల్లి: రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డేవిడ్

చింతలమానేపల్లి, డిసెంబర్ 28: రైతులకు ఇబ్బంది కలుగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంతోపాటు రవీంద్రనగర్-1లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా పూర్తి చేయాలన్నారు. తర్వాత రవీంద్రనగర్‌లోని బాబాపూర్, గంగాపూర్ పీహెచ్‌సీని సందర్శించారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డీటీ దాఫ్లత్, ఆర్ఐ విజయ్, డా రాజ్‌కుమార్, ఏఈవోలు శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, సెంటర్ ఇన్‌చార్జి తాజీమ్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

మద్దతు ధర పొందాలి

కౌటాల, డిసెంబర్ 28: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ డేవిడ్ సూచించారు. శనివారం వీరవెల్లి, సాండ్‌గాం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పుష్పలత, ఎంఆర్ఐ దేవేందర్, ఎంఏవో పుష్పలత, ఏఈవోలు ఘన్‌శ్యాం, సిద్దార్థ ఉన్నారు.

గుడిరేవులో పశు వైద్య శిబిరం

దండేపల్లి, డిసెంబర్28: గుడిరేవులో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. 33 పశువులకు ఉచిత గర్భకోశవ్యాధి నివారణ పశు వైద్య చికిత్సలు, కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 19దూడలకు నట్టల నివారణ ముందులు పంపిణీ చేశారు. ఇక్కడ మండల పశు వైద్యాధికారి ధన్‌రాజ్, గోపా లమిత్ర సుజాత, సూపర్‌వైజర్ రవి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీతోనే సమస్యలు పరిష్కారం

సమావేశంలో పాల్గొన్న ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

రెబ్బెన, డిసెంబర్ 28: సింగరేణిలో కార్మికుల సమస్యలు ఎర్రజెండా యూనియన్ ఏఐటీయుసీతోనే పరిష్కారం అవుతాయని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్క సమ్మయ్య తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీ, గోలేటి సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్, జీఎం కార్యాలయంలో జరిగిన గేట్ మీటింగ్ వారు హాజరై, సింగరేణి స్టక్చర్ కమిటీ సమావేశంలో జరిగిన అంశాలను కార్మికులకు వివరించారు. సమావేశంలో ఏఐటీయుసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు శేషశయనరావు, జగ్గయ్య, జూపాక రాజేశ్, మీస చంద్రశేఖర్, కే కిరణ్‌బాబు, ఆనంద్, దివాకర్, ఫిట్ కార్యదర్శులు మారం శ్రీనివాస్, ఎంబటి రామయ్య, అశోక్, నాయకులు ఓదెలు, శ్రీనివాస్, అంజయ్య, రామ్‌కిషన్, గోపాల్, సురేశ్‌కొరి, మంతెన వేణు, నరేశ్, సత్యనారాయణ, షకీల్, కోటి, గణేశ్, తిరుపతి, సమీ, తిరుపతి, కాస శ్రీనివాస్, వసీం, మాధవరెడ్డి, రవి, రవీందర్ ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కాసిపేట, డిసెంబర్ 28: దేవాపూర్ పంచాయతీలోని అచ్యుత్ రావుగూడలో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన ఘటనలో బాధితురాలు ఆత్రం సత్యవతికి రతన్ టాటా జన్మదిన సందర్భంగా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ వారు 26 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను శనివారం అందించారు. ఇక్కడ సీనియర్ బిజినెస్ అసోసియేట్ పిల్లి రవీందర్, బిజినెస్ అసోసియేట్ దండవేణి చందు, బింగి శ్రీనివాస్, ఎస్ఎల్ మూర్తి, తొగరి శ్రీనివాస్, మెడపట్ల భరత్, గోమాస దేవాజీ, రూపేశ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందిస్తున్న టాటా ఇన్సూరెన్స్ ప్రతినిధులు

కర్ణాటకలో రోడ్డు ప్రమాదం..

- మంచిర్యాల జిల్లా వాసి మృతి

సందీప్ (ఫైల్)

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 28: మంచిర్యాల జిల్లా దొరగారిపల్లె చెందిన బల్లెపల్లి సందీప్ (31) శుక్రవారం రాత్రి కర్ణాటకలోని మైసూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సందీప్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తన స్నేహితులతో కలిసి కారులో విహారయాత్రకు వెళ్తుండగా శుక్రవారం మైసూర్ ప్రాంతంలో ఆ కారు ప్రమాదానికి గురికాగా, సందీప్‌తోపాటు మరొకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదం నెలకొన్నది.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 28: నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ సూచించారు. శనివారం మంచిర్యాల పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ ఆర్ ప్రకాశ్‌తో కలిసి సందర్శించి, మాట్లాడారు. డిసెంబర్ 31న రాత్రి ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీగా ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలు, ప్రధాన కూడళ్లల్లో డ్రంకెన్ డ్రైవ్, వాహన తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను నూతన సంవత్సర వేడుకల కోసం బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని, కుటుంబ సమేతంగా ఇంట్లోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఇక్కడ పట్టణ సీఐ ప్రమోదరావు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ నరేశ్‌కుమార్, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 28: కాగజ్‌నగర్ పట్టణ కేంద్రంలో బాలాజీనగర్‌కు చెందిన బండి సతీశ్ తన అనుచరులతో కలిసి శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వీరికి పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఇక్కడ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లేండుగురే శ్యామ్ రావు, మహిళా కన్వీనర్ లలిత, ఆవుల రాజ్‌కూమార్, అశ్లాం, నాయకులు, తదితరులు ఉన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం ఎన్నిక

శంకర్‌ను సన్మానిస్తున్న సింగరేణి రిటైర్డ్ కార్మికులు

మందమర్రి రూరల్, డిసెంబర్28: మందమర్రి సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం నూతన అధ్యక్షుడు వాసాల శంకర్‌ను ఎన్నుకున్నారు. శనివారం పట్టణంలో సింగరేణి పాఠశాల మైదానంలో మెడికల్, రిటైర్డ్‌మెంట్, అన్‌ఫిట్ అయిన కార్మికులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసాల శంకర్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్ రిటైర్డ్ కార్మికులకు ఇవ్వాలని సింగరేణిని కోరుతానన్నారు. రిటైర్డ్‌మెంట్ కార్మికుడికి 250 గజాల స్థలం ఇవ్వాలని, మెడికల్ బిల్ ₹5లక్షల నుంచి ₹10 లక్షలకు పెంచాలని, 11వ వేజ్ బోర్డ్‌లో కొత్త పెన్షన్ దాని ఏరియార్స్ చెల్లించే చూడాలన్నారు. అనంతరం శంకర్‌ను సన్మానించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

కౌటాల, డిసెంబర్ 28: మండల కేంద్రంతోపాటు ముత్తంపేటలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో కోట ప్రసాద్ శనివారం పరిశీలించారు. సర్వే విధివిధానాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి సాయికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

కోటపల్లి, డిసెంబర్ 28: రాపనపల్లి యూపీఎస్ టీచర్ ఆసంపల్లి తిరుపతి తన కుమారుడు విజ్ఞాన్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా సామగ్రి, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

మందమర్రి రూరల్, డిసెంబర్ 28: క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ సూచించారు. శనివారం పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో మందమర్రి ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ మ్యాచ్‌లో సజ్జు వర్సెస్ తేజ టీమ్‌లు పోటీపడగా, సజ్జు టీం గెలుపొందింది. ఈ టోర్నీకి పిండి సాగర్ ఉత్తమ క్రీడాకారుడిగా నిలిచాడు. విజేత టీమ్‌కు ఎస్ఐ బహుమతులు అందజేశారు.

బోర్ పనులు ప్రారంభం

కాసిపేట, డిసెంబర్ 28: మంచినీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా లంబాడీతండా(కే)లో శనివారం నూతన బోర్ పనులను నాయకులు ప్రారంభించారు.ఇక్కడ నాయకులు బానోత్ పరుశురాం, మాజీ ఉప సర్పంచ్ తిరుమల్, బానోత్ హన్మంతు, అజ్మీరా విజయ్, బానోత్ శంకర్, బానోత్ తులసీరాం ఉన్నారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదు

సభ్యత్వం అందజేస్తున్న టీఎన్జీవో అధ్యక్షుడు శ్రీహరి

హాజీపూర్, డిసెంబర్ 28: జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో శనివారం తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సభ్యత్వాన్ని సంఘం అధ్యక్షుడు గడియారం శ్రీహరి చేపట్టారు. ఇక్కడ మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు గోపాల్, డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్, తదితరులు ఉన్నారు.

కేంద్రమంత్రికి వినతి

కోటపల్లి, డిసెంబర్ 28: రాపనపల్లి సమీపంలోని సమ్మక్క-సారలమ్మ ఆలయం వద్ద ఉన్న సమస్యలు పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ గోదారి శ్రావణ్‌కుమార్ శనివారం వినతి పత్రం సమర్పించారు. రాపనపల్లి సమీపం